ప్రఖ్యాత చర్మ వ్యాధి నివారణ నిపుణులు
Dr. C. పుహశేంది, M.A.B.T.,R.I.M.P.
16-8-74, 17-8-74, 18-8-74
తేదీలలో గ్రీన్ హోటల్, పుత్లిబౌలి, హైదరాబాదు-11 లో బస చేయుచున్నారు.
బొల్లి మొ. సకల సుదీర్ఘ చర్మ వ్యాధులకు, ఆస్మా మొ. సుదీర్ఘ వ్యాధులు సంపూర్ణనివారణకై సంప్రదింపండి.

ఉదయం ... 30455

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
14-8-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 133
పుటలు : 4
వెల : 25 పైసలు


అందమైన వజ్రములు
స్వి గుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అరి మంచిదై వుండాలి
పైగా మీరే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం : రాజ్యసభలో ప్రతిపక్షాల ఆరోపణ; వాకౌట్



"...ఆకాశం నల్లగా ఉంది..."
యిదటయ్యా నువ్వు మా వాడికి చెప్తున్న ప్రయివేటూ !"
"నేనేం చెయ్యను సార్ ! పాఠ్య పుస్తకాల్లో ఉన్నదే చెపుతున్నా !!"

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : ఆగస్టు 9వ తేదీన ఢిల్లీలో యువజన ప్రదర్శనను నిర్వహించడానికి అధికారపక్షం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసిందని జనసంఘం నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వాని చేసిన ఆరోపణతో ఏకీభవిస్తూ అందుకు నిరసన సూచనగా ఈ వేళ రాజ్యసభ నుంచి ప్రతిపక్షసభ్యులు చాలామంది నిష్క్రమించారు.

సంస్థాకాంగ్రెసు జనసంఘం, స్వతంత్ర, సోషలిస్టు పార్టీ, డి. కె. డి.ల సభ్యులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

సి. పి. ఐ., ముస్లింలీగ్ సభ్యులు నిష్క్రమించలేదు.

జనసంఘం సభ్యులు శ్రీ జె. సి. మధుర్, శ్రీ రాజనారాయణ్ ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఈ వ్యవహారాన్ని ప్రస్తావించి, ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం గూర్చి విచారణ జరిపించాలని కోరారు.

ప్రదర్శనలో పాల్గొనడానికి టిక్కెట్లు లేకుండా ఢిల్లీవచ్చే ప్రయాణికులను పట్టుకోవడాన్ని ప్రభుత్వం ఆదేశించిందనీ, ప్రదర్శకులను లీసుకువచ్చిన ట్రక్కులకు, బస్సులకు పెట్రోల్ నిమిత్తం ప్రత్యేక పర్మిట్లు ఇవ్వబడ్డాయనీ వారు చేసిన వాదాన్ని పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ వోమ్‌మెహతా ఖండించారు.

సభ్యులు ఆరోపించినట్లుగా కేంద్రం అలాంటి ఆదేశాలనుగాని, రైళ్లకు సరఫరాకు ప్రత్యేక పర్మిట్లనుగాని ఇవ్వలేదని కూడా ఆయన చెప్పారు.

టిక్కెట్లు లేకుండా ఢిల్లీ వస్తున్నప్పుడు తిరిగి వెడుతున్నప్పుడు ఈ జనం రవుడీతనానికి పాల్పడ్డారనీ, మధుర్, లగ్రా, కోట సహా రైల్వే స్టేషన్‌ లలోని దుకాణాలను దోచుకున్నారనీ, అంటున్నప్పటికీ వారిని తనిఖీ చేసేందుకు గాని, దోపిడీని నిరోధించేందుకు గాని ఎవరూ లేరనీ శ్రీ మధుర్, శ్రీ రాజనారాయణ అన్నారు. బోక్యం చేసుకోనవద్దని పోలీసులను ఆదేశించడం జరిగినదని శ్రీ మధుర్ అంటూ ఈ వ్యవహారంతటిపైన విచారణ జరిపించాలని కోరారు.

సూరత్ వరకు దుకాణాలన్నీ దోచివేయబడ్డాయని శ్రీ రాజనారాయణ అన్నారు. పోలీసులు రుపాకి కాల్పులు జరుపవలసివచ్చేంతగా ఈ జనం పెచ్చు మీరారని గుజరాత్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నట్లు ఆయన ఉటంకిస్తూ 600 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెల్పారు.

ఈ విషయమై విచారణ జరిపించాలని శ్రీ మహావీర్‌త్యాగి (సంస్థా) కాంగ్రెసు ప్రభుత్వ్యనికి సూచించారు. ప్రభుత్వం వద్దనుంచి ఏ సహాయం రానందున తాము తమ పార్టీ సభనుంచి నిష్క్రమిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ప్రభుత్వ పైభరికి, అధికార యంత్రాంగం దేడియా. సమాచారశాఖ, రైల్వే, పోలీసు విద్యాశాఖ— దుర్వినియోగానికి, నిరసనగా తాము నిష్క్రమిస్తున్నట్లు శ్రీ అద్వాని తెల్పారు.

అధికార పక్షం ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసిందనడం నిరసనగా తమ పార్టీ కూడా సభనుంచి నిష్క్రమిస్తున్నట్లు డి. ఎం. కె. ప్రతినిధి చెప్పారు.

మధిరలో 12 మంది మార్క్సిస్టు కార్యకర్తలను అరెస్టుచేయడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. అరెస్టుచేసిన వారిని విడుదల చేయాలని శ్రీయుతులు వోంకార్, ఎ. శ్రీరాములు, రజబలీ, సి. వి. కె. రావు ప్రభృతులు కోరారు.



ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గత శుక్రవారంనాడు న్యూఢిల్లీలో విద్యార్థి, యువజన సమావేశంలో ఉపన్యసించిన దృశ్యం

సిబ్బందిపై పగ సాధింపు ఆరోపణ: రైల్వేమంత్రి ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : రైల్వేశాఖ పగసాధింపు విధానాన్ని అనుసరిస్తున్నదన్న ఆరోపణను రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో ఖండించారు. అన్యాయం జరిగిన సందర్భాలను అధికారుల దృష్టికి తెచ్చేందుకు గుర్తించబడిన రెండు రైల్వే సిబ్బంది సమస్యాలకు తగినన్ని అవకాశాలున్నాయనీ కూడా ఆయన అన్నారు.

కార్మికవర్గం హక్కులను కాపాడేందుకు కేంద్ర కార్మిక సంఘాలు అన్నీ విలకడగా పోరాటం సాగిస్తాయని పత్రికలలో వెలువడిన వార్తలు ప్రభుత్వం దృష్టికి వచ్చిందనీ అయితే సంఘవరకు ఏ సంఘం మంచి అధికారిత్వం కలిగివుందనీ ఆందలేదనీ శ్రీ మిశ్రా తెల్పారు.

పుంఖానుపుంఖంగా వచ్చిన ప్రశ్నలకు శ్రీ మిశ్రా సమాధానం చెబుతూ రైల్వే సిబ్బంది పట్ల పందర్భంగా దేశరక్షణ నిబంధనలక్రింద గాని, అంతరంగిక భద్రతా చట్టం క్రింద గాని అరెస్టు చేయబడిన 19 వేల మందికి పైగా ఉద్యోగులలో సుమారు 600 మంది మాత్రమే ప్రస్తుతం జైళ్లలో ఉన్నారని అన్నారు.

విధ్వంసక కార్యకలాపాలలో పాల్గొన్నారనీ, రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారనీ వీరిపై ఆరోపణలు ఉన్నాయనీ, అయినప్పటికీ ఈ కేసులను సమీక్షించడం జరుగుతున్నదనీ తెల్పారు.

ఏవి ఏమైనా జైలులో ఉన్నవారిని విడుదల చేయాలో మానాలో నిర్ణయించుకోవలసింది రాష్ట్రప్రభుత్వాలేనని, కేంద్రం ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలపై ఎలాంటి వత్తిడి తీసుకు రాదని శ్రీ మిశ్రా వివరించారు.

శ్రీ మధులిమాయే : కేంద్రం ఆదేశం మీదనే ఈ అరెస్టులు జరిగాయి. ఈ మేరకు జారీ చేయబడిన ఒక రహస్య ఉత్తర్వుస్వకొంతకాలం క్రితం సభవారి ముందు ఉంచడం జరిగింది.

జైలులోఉన్న వారిపై కఠినమైన ఆరోపణలు చేయవలసిందిగా సగసాధింపునకు లోనవుతున్న ఉద్యోగులను కోరుతున్నారనీ, తిరిగిఉద్యోగాలు ఇవ్వడానికి, లేదా ఆరోపణలను ఉప సంహరించడానికి అధికారులు డబ్బు అడుగుతున్నారనీ శ్రీమతి పార్వతీకృష్ణన్ ప్రశ్నించారు.

శ్రీ మిశ్రా ప్రత్యుత్తరమిస్తూ కేంద్రం అలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. ఈ విషయంలో నిర్ణయానికి రావలసింది స్థానిక అధికారులేనని కూడా చెప్పారు.

జైలులో ఉన్నవారిసందర్శనకు నిషేధించి, వారిపై రైల్వే అధికారుల ద్వారా చర్య తీసుకోవచ్చునని శ్రీ ఎ. బి.వాజపాయ్ వాదించారు.

శ్రీమతి సావిత్రీబాయ్ అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి సమాధానం చెబుతూ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉద్యోగులు ఈ వ్యవహారాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ పరిశీలనకు తీసుకెడతారని తాము భావించడం లేదని కూడా చెప్పారు.

"శాంతి భద్రతలతో చెలగాటం సహించము" ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13 : శాంతిభద్రతల విషయంలో యిదేచ్ఛగా వ్యవహరించదలచిన వారిని ప్రభుత్వం సహించబోదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం శాసనసభలో స్పష్టం చేశారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం మార్క్సిస్టు సభ్యుడు శ్రీ వోంకార్ ఖమ్మం జిల్లాలో మార్క్సిస్టు కార్యకర్తల అరెస్టులను సభాకార్యక్రమాలు 341 లో నిబంధనక్రింద సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఒక ప్రకటనచేస్తూ, ఆందోళన చేసే ప్రతిపక్షాలపై ప్రభుత్వం కక్ష సాధించదని చెప్పారు.

అక్రమ నిర్బంధం బయటకు తీసే ఆందోళన సందర్భంగా ఇమ్మంధో తొమ్మిదిమందు, మధిరలో 12 మంది మార్క్సిస్టు కార్యకర్తలు అరెస్టుచేయడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. అరెస్టుచేసిన వారిని విడుదల చేయాలని శ్రీయుతులు వోంకార్, ఎ. శ్రీరాములు, రజబలీ, సి. వి. కె. రావు ప్రభృతులు కోరారు.



సచివాలయ స్థాయిలో తొలుత పరిపాలనా సంస్కరణలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13 : పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారుసులను మొదట సచివాలయ స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం అలోచిస్తున్నట్లు నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పడం జరిగింది.

శ్రీ మిశ్రా ప్రత్యుత్తరమిస్తూ కేంద్రం అలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. ఈ విషయంలో నిర్ణయానికి రావలసింది స్థానిక అధికారులేనని కూడా చెప్పారు.

జైలులో ఉన్నవారిసందర్శనకు నిషేధించి, వారిపై రైల్వే అధికారుల ద్వారా చర్య తీసుకోవచ్చునని శ్రీ ఎ. బి.వాజపాయ్ వాదించారు.

శ్రీమతి సావిత్రీబాయ్ అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి సమాధానం చెబుతూ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉద్యోగులు ఈ వ్యవహారాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ పరిశీలనకు తీసుకెడతారని తాము భావించడం లేదని కూడా చెప్పారు.

చర్చలో పాల్గొనే సభ్యులు లేక రాష్ట్ర శాసనసభ వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 13 : ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల అభివృద్ధి మండలి ఏర్పాటు బిల్లు పరిశీలనపై జరిగిన చర్చలో పాల్గొనడానికి సభ్యులు ముందుకురాని పరిస్థితి ఏర్పడటంవల్ల, శాసనసభ సమావేశం ఇవాళ 45 నిముషాలు ముందుగా ముగిసింది.

ఈ బిల్లు పరిశీలన రేపు కూడా కొనసాగుతుంది. సంయుక్త పరిశీలక సంఘం నుండి వచ్చిన బిల్లు మసాయిదా నిన్న సభ్యులకు సరఫరా చేశారు. అయితే సభ్యులు దీనిని చదివి చర్చించడానికిగాను చర్చను రేపటికి వాయిదా వెయ్యాలని సర్వశ్రీ ఎ. శ్రీరాములు, వంగా సత్యనారాయణ ప్రభృతులు కోరారు. ఇకనుంచి సభ్యులకు నివేదికలు తగిన వ్యవధిలో అందేట్లు చూస్తామని సభాపతి శ్రీ రంగారెడ్డి తెలియజేశారు. బిల్లును పరిశీలించవలసిందిగా సభవారిని కోరారు.

సుముగురు సభ్యులు ప్రసంగించాక, ఇంకా ఎవరైనా మాట్లాడుతారా అని సభాపతి శ్రీ రంగారెడ్డి అడిగారు. సభ్యులు ఇంకా చదివితే గాని చర్చలో పాల్గొనలేరని శ్రీ శ్రీరాములు అన్నారు.

తాము సంయుక్త పరిశీలక సంఘంలో సభ్యుడుగా ఉన్నామని, అయినప్పటికి సభ్యులెవరూ ప్రసంగించడానికి ముందుకు రాకపోతే తాము ప్రసంగిస్తామని శ్రీ సి. వి. కె. రావు అన్నారు. శ్రీ సి. వి. కె. రావు ప్రసంగిస్తున్న సమయంలో సభాపతి శ్రీ రంగారెడ్డి తమ చేంబర్‌లోకి వెళ్లారు. శ్రీ కాజారామనాథం అధ్యక్షస్థానంలోకి వచ్చారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ అనంతవెంకటరెడ్డి ప్రసంగించడం మొదలుపెట్టడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో శ్రీ రామనాథం ఇదు రెండు నిముషాలు ఎదురుచూసి ఎవరూ చేరకపోవడంతో సభ వాయిదా వేశారు.

విజయవాడలో పికెటింగ్: 188 మంది అరెస్టు

విజయవాడ, ఆగస్టు 13 : 144వ సెక్షన్ ధిక్కరించి విజయవాడ తాలూకా ఆఫీసువద్ద ఈ ఉదయం పికెటింగ్ చేసి వారితో 90 మంది మహిళలు సహా 188 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

చౌకధరలకు బియ్యం అమ్మాలనీ, నిర్బంధపు లేవీలు ఆర్డినెన్సు ఉపసంహరించాలనీ కోరుతూ, పోలీసు దమనకాండను నిరసిస్తూ, మార్క్సిస్టు, కమ్యూనిస్టుపార్టీ పికెటింగ్ ఉద్యమం ప్రారంభించి ఇవాళటికి రెండవరోజు. నిన్న పికెటింగ్ చేసినందుకు 110 మందిని అరెస్టు చేశారు. వారిని 10 రోజులు రిమాండ్‌లో ఉంచుతారు.

రష్యా, చైనాసహా అన్ని దేశాలతో మైత్రి అభివృద్ధికి అమెరికా కృషి : ఫోర్డ్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 13: సోవియట్ యూనియన్‌తో మైత్రి కొనసాగించడమే తన అభిమతమని అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డు పునరుద్ఘాటించారు.

ఆయన నిన్న రాత్రి అమెరికన్ కాంగ్రెస్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రథమంగా దేశ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ షాంఘై ప్రకటనలోని సూత్రాల ప్రాతిపదికపై చైనాతో కూడా మైత్రి సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని తాను కోరుతున్నానని పేర్కొన్నారు.

నిక్సన్ చైనా వెళ్లి పెకింగ్ నాయకులతో సత్సంబంధాలు నెలకొల్పుకున్న తర్వాత షాంఘైలో సంయుక్త ప్రకటన వెలువడింది.

అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం తన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు.

ప్రస్తుత అణ్యాయుధాగారంలో అమెరికా, రష్యాల మధ్య శాంతిసహజీవనాన్ని నెలకొనడం తప్ప మార్గాంతరం లేదని ఆయన నొక్కి చెప్పారు.

పశ్చిమాసియాలో సుస్థిర శాంతి సాధనకు అమెరికా చేస్తున్న కృషిని ఆ ప్రాంతంలోని దేశాలు సద్వినియోగం చేసుకోవాలని ఫోర్డు కోరారు.

ఏయత్నాలు విషయంలో పారిస్ ఒప్పందాన్ని పాటిస్తామని ,లావోస్‌లో కాల్పుల నిరోధానికు, సంప్రదింపుల ద్వారా పరిష్కారం సాధించడం తమ ఉద్దేశమని ఆయన అన్నారు.

పోరు తమ ప్రసంగంలో ఇంకా ఆయన పేర్కొన్నారు..

"దేశంలో ద్రవ్యోల్బణం నెలకొనివున్నది. దీన్ని అదుపు చేసే మార్గాలు అన్వేషించడానికి అధికారుల, కార్మికుల, పరిశ్రమదారుల, వ్యవసాయ రంగం ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయదలచాను. ఈ సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తాను.

రక్షణ రంగం

రక్షణ రంగంలో నిధులను తగ్గించడానికి నేను వ్యతిరేకం. రక్షణకు తగిన చర్యలు తప్పవు. ప్రమత్తత తగదు. అమెరికా విదేశాలలో గల తన బాధ్యతలను నిర్వర్తించాలి. హామీలను పాటించాలి.

అమెరికా తన మిత్ర దేశాలన్నింటితో సత్సంబంధాలు కొనసాగిస్తుంది.

ఇకముందు వాటర్‌గేట్ వంటి సంఘటనలు జరుగనివ్వను. అధికారులు అనధికారులు చట్ట వ్యతిరేక చర్యలకు లోనుకాకుండా చూడటం నా విధి.

దేశం పురోగమించడానికి కాంగ్రెసు ఉభయ సభల సభ్యులు, ప్రజలు నాకు తోడ్పడాలని కోరుతున్నాను.

ద్రవ్యోల్బణం వాషింగ్టన్‌లో ప్రజలకు ప్రథమ శత్రువు. దీన్ని నివారించడానికి అందరం కృషి చేయాలి.

జనరల్ మోటార్స్ కంపెనీ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించడం నాకు చాలా విచారాన్ని కలిగిస్తున్నది. ఈ చర్య ద్రవ్యోల్బణాన్ని అరికట్టేది కాదు."

పూర్వాధ్యక్షుడు నిక్సన్ చేపట్టిన విదేశాంగ విధానాన్ని తానుకూడా అనుసరించగలనని అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ ప్రకటించారు.

అమెరికన్ కాంగ్రెసు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఆయన నిన్నరాత్రి ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

నిక్సన్ చేపట్టిన విదేశాంగ విధానం సముచితమైనదని ఫోర్డ్ అన్నారు.

దక్షిణాసియా, పశ్చిమాసియాలకు సంబంధించిగాని హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళం ఉనికి గురించిగాని, రష్యా, చైనా, బరోపా, లాటిన్ అమెరికా, జపాన్‌ల విషయంలోగాని నిక్సన్ విధానాలను ఫోర్డ్ కూడా తు.చ. తప్పక అనుసరిస్తారని తెలుస్తున్నది.

సాగర్ కాల్వలకు రెండవదశ ప్రశ్న లేదు : శాసనమండలిలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13 : నాగార్జున సాగర్ కుడికాల్వకుగాని, ఎడమకాల్వకుగాని రెండవదశ నిర్మాణం అన్న ప్రశ్నేలేదని, ఇప్పుడు ఈ కాల్వలు పూర్తిచేయడానికే రు. 100 కోట్లు కావాలనీ, కృష్ణానదిజలాల అవార్డు ప్రకారం రెండవ దశకు అవకాశంలేదనీ నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు.

అంతకు ముందు శ్రీ కైలా. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు జవాబిస్తూ, నాగార్జునసాగర్ ఎడమకాల్వ నుంచి హైలెవల్ కాల్వలను చేపట్టే ప్రతిపాదన ఏదీలేదన్నారు. ఈ కాల్వను చేపట్టడం ఆర్థికంగాను సాంకేతికంగాను ప్రయోజనకరంకాదని కూడా ఆయన చెప్పారు.

శ్రీ వీరమాదనేని వెంకటనారాయణ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, సాగర్‌కాలువలకు రెండవదశ ప్రశ్నలేదనీ, ఉప్పుకాల్వలను పూర్తిచేయడానికే రు. 100 కోట్లు కావాలనీ అన్నారు. హైలెవల్ కాలువ త్రవ్వడం అన్న ప్రశ్న కూడా లేదన్నారు. అయితే మేము కాల్వ స్థిరపు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద 50 వేల ఎకరాల సాగు తలపెట్టామనీ, యీ అలుగుబట్టు అనుబంధ పథకాలు ప్రస్తుతం పున్న కాల్వ పైనే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగుచేసుకోవడం లాభకరంగాని, హైలెవల్ కాల్వ ప్రయోజనకరంకాదని, ఆయన చెప్పారు.

సత్యనారాయణ నేటి ఉదయం శాసనసభలో నూచించారు.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి మండలి ఏర్పాటు బిల్లుపై చర్చను శ్రీ సత్యనారాయణ ప్రారంభిస్తూ, కొన్ని పరిశ్రమలవారు పగటానికి, పట్టణాలకు దూరంగా పరిశ్రమలు నెలకొల్పి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తణుకు పట్టణంలో ముఖ్యమయిన పరిశ్రమలుగల ప్రాంతం ఒక పంచాయతీగా వున్నదనీ, దానిని కలిపి తణుకును మునిసిపాలిటీ మార్చాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో ప్రభుత్వం ఉదాసీనతను ఆయన నిశితంగా విమర్శించగా పురపాలక శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు జోక్యం చేసుకుని తణుకు పురపాలక సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ యిచ్చారు

డాక్టరు వి. చక్రధరరావు (ఇండి) పురపాలక సంఘం సభ్యులు ఇద్దరినయినా పట్టణాభివృద్ధి మండలిలో ప్రతినిధులుగా తీసుకోవాలని సూచించారు.

శ్రీ ఎం. వోంకార్ (మార్క్సిస్టు) ఇళ్లస్థలాలు కొనుగోలు చేసుకునేవారిని పన్నుల భారాన్ని ఈ బిల్లు పెంచివేస్తున్నదని విమర్శించారు. గృహనిర్మాణానికి దెబ్బతగులుతుందని ఆయన అన్నారు. శ్రీ పి. జగన్నాథరెడ్డి (ఇండి) ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించాలని అన్నారు. స్వల్పదాయవర్గాలవారు పట్టణాల్లో గృహాలు నిర్మించుకోవడానికి స్థలాల పరిమితిని తగ్గించాలని ఆయన సూచించారు శ్రీ పి. వి. కె. రావు (ఇండి) పట్టణాభివృద్ధి మండలికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ నిధులు సమకూర్చాలని అన్నారు

శ్రీ అనంత వెంకటరెడ్డి (కాం) పట్టణాభివృద్ధి మండలి ఏర్పాటువల్ల, నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల అధికారాలు దెబ్బతినకుండా చూడాలని అన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 13 సెప్టెంబరు అయిదవ తేదీన ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వివిధ రాష్ట్ర రాజధానులలో ఉపాధ్యాయులు ధర్నా జరుపుతారా అని భారత సెకండరీ ఉపాధ్యాయ సమాఖ్యవారు యీ విషయం తెలియజేశారు.

మావూరులో
అన్నీ దెయ్యాలే
అసలు
మనుషులే లేరు
అందుకే
ఈవూరొచ్చేశా!
కృష్ణంరాజు సమర్పణం
గోలీకృష్ణా మూవీస్ వారి
కృష్ణవేణి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్
దర్శకత్వం: వి.మధుసూదనరావు
నాథ్ చలపాలిగోలి
నాగేశ్వరావు, లక్ష్మీకాంతారావు
లక్ష్మి ఫిలింస్ రిలీజ్

ప్రకటన

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15వ తేదీ ఆంధ్రపత్రిక 14 పేజీలతో వెలువడును. వెల : 35 పైసలు. న్యూస్ ఏజెంట్లు, పాఠకులు గమనించగలరు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక

కేంద్ర విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు రిజర్వేషన్: రాష్ట్ర ప్రభుత్వ కృషి : ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 13 : కేంద్ర విశ్వవిద్యాలయం అకడమిక్ కవున్సిల్‌లో మనకు తగిన ప్రాతినిధ్యం పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం తన్నక కృషి చేయగలదని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు. ఈ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు రిజర్వేషన్ పొందడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు.

అంతకుముందు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు జవాబిస్తూ, కేంద్ర విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కోర్సులు కూడా ప్రవేశపెట్టాలనికోరుతూ విజ్ఞప్తి అందినట్లు చెప్పారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల వారికి సంతృప్తి కలిగించడానికి కేంద్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతామన్నారనీ, కాని దానిని ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన బిల్లులో పేర్కొనలేదనీ అన్నారు.

విద్యామంత్రి జవాబిస్తూ ఇతర కేంద్ర విశ్వవిద్యాలయాలలో మాదిరిగా ఇక్కడ కూడా స్థానికులకు ప్రాధాన్యత లభిస్తున్నదనీ, మరల ఈ విషయాన్ని అవసరమైతే కేంద్రానికి తెలుపగలమనీ అన్నారు.

శ్రీ కె. రామదాసు మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయంలో మనకు 50 శాతం సీట్లు రిజర్వేషన్ లభించేట్లు చూడాలనీ, దీనికి తగు ఉద్యోగాలు కూడా మనవారికి లభించేట్లు చూడాలనీ అన్నారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ ఈ విషయాలలో ప్రభుత్వం కూడా ఆరుద్దాగానే ఉన్నదనీ ఈ రెండు విషయాలలోనూ స్థానికులకు ప్రాధాన్యం పొందడానికి ప్రయత్నం చేస్తామనీ చెప్పారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ ఆంధ్రోద్యమ సమయంలో ఈ విశ్వవిద్యాలయ స్థాపన ప్రశ్న వచ్చిం

మిగతా 2వ పేజీలో

ఆస్పత్రిలో పసిబిడ్డను అమ్మిన నర్సులు

బెంగుళూరు, ఆగస్టు 13 : కార్పొరేషన్ ప్రసూతి ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన పసిబిడ్డను, ఆ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సులు రూ. 20 లకు అమ్మివేశారని ఈ ఉదయం క్రిందటి నెలలో జరిగిందని కార్పొరేషన్ కవున్సిలర్ శ్రీ ఎం. రామదేవ్ చెప్పడం జరిగింది.

నిన్న కార్పొరేషన్ కవున్సిల్ సమావేశంలో శ్రీ రామదేవ్ మాట్లాడుతూ, ఈ బిడ్డనుకన్న తల్లి, నర్సు బిడ్డలనిచ్చిన మామూళ్లు ఇవ్వనందున నర్సులు బిడ్డను అమ్మివేశారని ఆయన చెప్పారు.

ఈ నేరానికి పాల్పడిన నర్సులను సస్పెండ్ చెయ్యి, బిడ్డను తిరిగి తల్లికి అప్పగించడం జరిగిందని, కార్పొరేషన్ కమిషనర్ కవున్సిల్ సమావేశంలో తెలియజేశారు.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. శ్రావణ బ. ఏకాదశి

1974 వ సం ఆగస్టు 14 బుధవారం బుధ: బ. ఏకాదశి: ప. 2.37, నక్షత్రం: ఉ. 9.36 వర్జ్యం : సా. 5.16 మొదలు 6.43 వరకు..

1974 వ సం. ఆగస్టు 15 గురువారం గురు: బ. ద్వాదశి: సా. 11.36, ఆర్ద్ర: ఉ. 7.30, పునర్వసు తె. 4 55, వర్జ్యం: సా. 6.13 మొదలు 7.38 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం శ్రావణ బ. ఏకాదశి : బుధవారం

ఆహారధాన్యాల సేకరణ

—ంంం

తంతి "Shipyard" Telex: టెలిఫోన్:
విశాఖపట్నం V -227 7281 (10 లైనులు)

హిందూస్థాన్ షిప్‌యారు లిమిటెడ్

(భారత ప్రభుత్వమువారి యాజమాన్య సంస్థ)

గాంధీ గ్రామ్ : విశాఖపట్నం-530005.

అమ్మకమునకు

1.	కోరోబుల్ లండ్ ఇండస్ట్రియల్ స్టీల్ స్క్రాపు (కటిన)	దాదాపు టన్నేజి 300	ఎం. టన్నులు
2.	స్టీల్ మెల్టింగ్ స్క్రాపు మరియు ఎం.ఎస్. ఎరింగులు 12 ఎం. ఎం. వెడల్పు వరకు	డిటో 200	ఎం. టన్నులు
3.	ఎం.ఎస్./టిఎఆర్ స్టీలు కొండ్లు విడుపులో సంబంధము లేకుండా 6 ఎం. ఎం.	డిటో 20	ఎం. టన్నులు

పూర్తి వివరములు మరియు స్పెసిఫికేషనులు గల టెండరు డాకుమెంట్లు పొందగోరువారు వానిని యీ క్రింది సంతకముదారుని ఆఫీసు నుండి నెట్టు ఒకటికి రు. 10 వంతూ (ఒ సొమ్ము తిరుగ జమరాదు) హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్, విశాఖపట్నం—530005 వారికి చెల్లింపబడునట్లు పొందిన క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుద్వారా జమకట్టి పొందవచ్చును.

టెండర్లు తెరువబడు తేది : 30—9—1974.

(సం) బి. సాహెబ్‌నాయుడు,
కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరు నోటీసు

No CED/CNE/61/74—75 Dt. 5—8—1974

శ్రీహరికోట రేంజ్, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌నందు ఈ క్రింది పనులు చేయుటకు, సదరు పనులకు సమానమైన మరియు పరిమాణము గల పనులు చేసియున్న అనుభవము గలిగిన కంట్రాక్టర్ల నుండి ఇండియా ప్రెసిడెంట్ తరపున సీలుచేసిన టెండర్లు దాఖలు చేయకోరబడుచున్నవి.

పనుల నెం	పని వివరము	మచారు విలువ	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్	టెండరు డాకుమెంటు విలువ
1.	శ్రీహరికోట (సివిల్ ఇంజనీరింగ్ వర్క్సు) వద్ద షిపింగ్ సెంటర్ (ఉత్తరపు బ్లాకు) నందు నిర్మించుట	రు. 70000	రు. 1750	రు. 5+ ఎస్.టి.

షరతులు మరియు టెండరు డాకుమెంట్లు పొందగోరువారు వానిని దిగువ సంతకము దారు ఆఫీసునుండియు మరియు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, సివిల్ యింజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండియు, తేది 13—8—74 నుండి 27—8—1974 వరకు యే పని దినములలోనైన ఉదయం 10 గంటల నుండి సా. 4 గంటల మధ్య సదరు ఫారము ఖరీదు క్రింద పైన తెలుపబడిన మొత్తమును చెల్లించి పొందవచ్చును. టెండరు పై తరహా మరియు పరిమాణములగల్గి పనులు చేయుటకు తమవద్ద గల సాంకేతిక మరియు ఆర్థికపరమైన స్థితిగతులు జుజువు పర్చు దాఖలాలు టెండరు పత్రములకై వంపు దరఖాస్తులతో జతపరిచి పంపవలెను.

టెండర్లను జనరల్ కన్స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, 6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35 హడోస్‌రోడ్, మద్రాస్—600006 వారిచేత తి. 28—8—74 తేది మ 2—30 గంటలవరకు అందుకొనబడును. అటుపైన వారిచేత, అదే దినమున సా 3 గంటలకు వారి ఆఫీసులో ఆ సమయమునందు హాజరైన టెండర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును

టెండరు డాకుమెంట్లలో తెలుపబడిన ప్రకారము ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము టెండరుతో కూడా దాఖలు చేయవలెను ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముతో కూడా వచ్చిన టెండర్లు విరాకరించబడుదుము.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు.

ట్రయినింగ్

రేడియోమెకానిక్స్, స్పేస్‌సూపర్వు, టెలిగ్రఫిస్ట్స్, సిగ్నలర్సు, వైర్‌లెస్ అండ్ టెలిప్రింటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్, మోటార్ డ్రైవింగ్ కండక్టర్ ఉద్యోగాలకు శిక్షణ. వివరాలకు 25 పైసల స్టాంపు పంపుము.

A. P. T T College (Recognised) Tilak Road, Tirupati.

ప్రకటన

అనంతపురం జిల్లాలోని కల్లు మరియు సారాయి అంగళ్లు 1974—75 (అనగా 1—10—74 నుండి 30—9—75వరకు) ఎక్సైజు లీజుకు 30—8—74 నుండి 11—9—74 వరకు అనంతపురం తాలూకా ఆఫీసు ఆవరణలో వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు ఈ క్రింద కనబరచిన ఆఫీసులలో దొరకనిన వివరములు పొంద వచ్చును.

(1) సూపరింటెండెంటు ఆఫ్ ఎక్సైజు అనంతపురం.

(2) ఆయా తాలూకాలోని ఎక్సైజు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు

సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్సైజు అనంతపురం జిల్లా.

కర్నాటక ప్రభుత్వము

నెం. SAS/DTS/87/74—75
తేదీ 12—7—74

నోటిఫికేషన్

ఈ క్రింద వివరింపబడిన కోత కలప, 1974 సెప్టెంబరు, 4 మరియు 5వ తేదీలయందు యీ డివిజనుకు చెందిన సాన్ టింబర్ డిపో, ధర్మదేలియందు ప్రతిదినము ఉదయము 8—30 గంటల నుండి మధ్యాహ్నము 12 గంటల వరకున్ను మరియు మధ్యాహ్నము 2—30 గంటల నుండి సా. గంటల వరకున్నూ బహిరంగవేలము ద్వారా విక్రయింపబడునని యావన్మందికి యెరుకనిమిత్తము యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వ.నెం.	వివరములు	పరిమాణం ఘ.మీ.లో
1.	రేకు కోత కలప	475.000ఘ.మీ
2.	అడవి కోతకలప	37.000ఘ.మీ
3.	రేకు పనికి రాని ముక్కలు	15.000ఘ.మీ పేర్కియుంచబడియున్నవి

వేలము అమ్మకమునందు షరతుల వివరము అన్నదినీ, తెలుపబడును

బి. గాంతారామ ఆచెన్న
ఫారెస్టు ఇంజనీరు,
ఇంజనీరింగ్ డివిజన్,
దండేలి ॥ 12—7—74

1974—79 కాలంలో రాష్ట్రానికి 700 కోట్ల నిధులు

హైదరాబాద్, ఆగస్టు 13 : ఆర్థిక సంఘం సిఫార్సుల ఫలితంగా 1974—49 కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు 776.01 కోట్ల రూపాయల నిధులు మంజూరుగలవని నిన్న శాసనసభలో ప్రభుత్వం తెలియచేసింది.

1974—79 కాలంలో కేంద్రప్రభుత్వానికి చెల్లించవలసిన బుణాలలో మినహాయింపు ఇవ్వబడిన 191.20 కోట్ల గూడ పైమొత్తంలో చేరివుంది.

పట్టణాల సౌందర్య పోషక సంఘం

హైదరాబాద్, ఆగస్టు 13 : రాష్ట్రస్థాయిలో పట్టణాల సౌందర్యపోషక సంఘం నెలకొనాలని రాష్ట్ర శాసనసభ్యుల సంయుక్త సంఘంవారు సిఫార్సు చేశారు. పట్టణాల అభివృద్ధి, పట్టణాల అభివృద్ధి సంస్థల బిల్లుపై ఏర్పడిన సంయుక్త సంఘంపై సిఫార్సు చేశారు.

సంయుక్త సంఘం నివేదికను నేడు శాసనసభకు పురపాలక శాఖ మంత్రి, ఈ సంఘం అధ్యక్షుడయిన శ్రీ సుబ్బరాయుడు సమర్పించారు.

—:o:—

బుల్సార్ రైల్వేస్టేషన్‌లో లూటీకి దిగినవారిపై కాల్పులు : ఒకని మృతి

అహ్మదాబాద్, ఆగస్టు 13 : దక్షిణ గుజరాత్‌లోని బుల్సార్ రైల్వేస్టేషన్ వద్ద దోపిడీ, దర్జాస్వకాండకు దిగినట్లు ఆరోపించబడుతున్న "యువజన కాంగ్రెస్ ప్రత్యేక రైలు" లోని ప్రయాణికులపై రైల్వే పోలీసులు ఏడు రౌండ్లు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించినట్లు ఇక్కడకు అందిన అధికార వార్తల వల్ల తెలుస్తోంది. ఈ కాల్పులలో మరి 8 మంది గాయపడ్డారు. ఈ రైలు ఢిల్లీ నుంచి బొంబాయి వస్తోంది.

ఈ ప్రయాణికులు ప్లాట్‌ఫారంమీదగల సంతోషశాలలోని తినుబండారాలు దోచుకొన్నారని ఆరోపించబడుతోంది.

రైల్వేస్టేషనులో గల ఎనిమిది మంది పోలీసులు లాఠీఛార్జి చేశారు. కాని ప్రయాణీకులు పోలీసులపై సోడా బుడ్లు, మోదలైనవి విసరడంతో, పరిస్థితి అదుపు తప్పి, పోలీసులు ఏడు రౌండ్లు కాల్పులు జరిపారు. కాల్పులలో గాయపడినవారిలో ఒక వ్యక్తి మరణించాడు.

కరుణానిధితో త్రిదిబ్ సమావేశం

మద్రాస్, ఆగస్టు 13 : రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి నిన్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధిని కలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన బెంగళూరు బయలుదేరి వెళ్ళారు.

అమ్మకము

క్రొత్త డిజైన్లలో సన్ మైకా వచ్చియున్నది. సీలింగుకు ఉపయోగించు సన్ మైకా చీపులో వున్నది. నవరంగ్ ఇండస్ట్రీస్, గోపాలరెడ్డి రోడ్, నవరంగ్ టాకీస్‌వద్ద, విజయవాడ—2.

మద్రాసు, మోటారు ఆక్సిడెంటు క్లెయిమ్సు ట్రిబ్యునల్

O. P. No. 4/1974

పిటిషనరు : జానీబాష.
1 వ రెస్పాండెంటు : పల్లవ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ లిమిటెడ్. సదరు సంస్థ తరపున ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, మద్రాసు.
2 వ రెస్పాండెంటు : జహీరాబీ.
అడ్వకేటు W/o అబ్దుల్‌కరీంసాహెబ్. రామన్నపేట, పేతపర్సాల్‌పోస్టు, వయా తిరుమల్లిరి.

మీకు తేది 22.8.74 ఉ. 11 గంటలకు కోర్టుకు హాజరు కావలెను. అట్లు రానిఎడల యీ విషయము విచారింపబడి పరోక్షంగా తీర్మానింపబడును. ఎస్. వీరరాఘవన్
పాది తరపు అడ్వకేటు.

మద్రాసు, మోటారు ఆక్సిడెంటు క్లెయిమ్సు ట్రిబ్యునల్

O. P. No. 430/1973

పిటిషనరు : లక్ష్మి
రెస్పాండెంటు : ఎస్. ఎస్. కలియ

ది న్యూ ఇండియా అస్యూరెన్సు కో లిమిటెడ్. ఎస్. ఎస్. కలియ S/o జె. డి. కలియ కాపువీధి, నెల్లూరు (ఆంధ్రప్రదేశ్). తేది 24.8.74నాడు ఉ. 11 గంటలకు మీరు కోర్టుకు రావలెను. అట్లు రానిచో, యీ విషయం ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

ఎస్. వీరరాఘవన్
పిటిషనరు తరపున అడ్వకేటు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada.
Phones: 75667 & 75228.

ఫైనాన్స్ బిల్లుపై లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలు : సభాపతి ధిల్లాన్ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : అదనపు పన్నుల ప్రతిపాదనలతో కూడిన రెండవ ఫైనాన్స్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం పొందడానికి ప్రభుత్వం అనుసరించిన పద్ధతికి ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలను నిన్న లోక్‌సభలో సభాపతి శ్రీ ధిల్లాన్ సమర్థించారు. అయితే 1974—79 కాలంలో కేంద్రప్రభుత్వానికి చెల్లించవలసిన బుణాలలో మినహాయింపు ఇవ్వబడిన 191.20 కోట్ల గూడ పైమొత్తంలో చేరివుంది.

పన్నుల వల్ల రాగల ఆదాయాన్ని ఏయా ఖర్చుపెట్టాలని ప్రభుత్వం సంకల్పించిందో అధికారికంగా వివరించకుండా బిల్లును సభ పరిశీలించడం పట్ల పలువురు ప్రతిపక్ష సభ్యులు తెలిపిన అభ్యంతరాలపై తమ తీర్పు నిస్తూ, అనుబంధ పద్దులను, ద్రవ్య వినిమయ బిల్లును ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించవలసిందని ఆయన ఆర్థిక మంత్రిని ఆదేశించారు.

బిల్లుపై వారం రోజులపాటు సాగిన వివాదానికి సభాపతి ఆ విధంగా స్పష్టతనివ్వడం పరికారు. ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాల వల్ల గడచిన వారం రెండు సార్లు సభలో బిల్లుపై చర్చ ఆగిపోయింది.

పరిస్థితి అసాధారణమైనది, అత్యవసరమైనది అన్న ఆర్థికమంత్రి ప్రకటనను తాము కాదనడం లేదని, అయితే రెండవ ఫైనాన్స్ బిల్లు బడ్జెట్‌కు లుబ్ధిన నిర్వహణం క్రిందికే వస్తుందని, అందువల్ల రాజ్యాంగంలో నిర్దేశించబడిన పద్ధతిని, సభా కార్యక్రమ నిబంధనలను తు. చ. తప్పకుండా పాటించాలన్న ప్రతిపక్ష సభ్యుల వాదనలో తాము ఏకీభవించకుండా ఉండజాలమని సభాపతి పేర్కొన్నారు.

బడ్జెట్, ఆర్థిక ప్రతిపాదనలు సంవత్సరానికొకసారి వచ్చేవిగానే ఉండాలన్న శ్రీ హిరేన్‌ముఖర్జీ వాదనలో ఆయన ఏకీభవించారు.

ప్రభుత్వం అనుసరించిన పద్ధతికి మద్దతుగా ఆర్థిక మంత్రి యిదివరలో జరిగిన వాటిని ఉదహరించారని, సభాపతి అన్నారు. తాము సభా రికార్డులను పరిశీలించామని యిదివరలో ఉండిన సభాపతులు కొన్ని వ్యాఖ్యలు చేశారేగాని, పద్ధతులు నిర్దేశించలేదని తాము తెలుసుకున్నామని ఆయన వివరించారు.

ఇలాంటి విషయాల్లో ఇకముందు రాజ్యాంగం నిర్దేశించిన పద్ధతి, సభా కార్యక్రమ నిబంధనలు తు. చ. తప్పకుండా అనుసరించబడేలా చూస్తామని ఆయన చెప్పారు. సందర్భంగా సీనియర్ సభ్యులను ఆయా నిబంధనల సంఘాన్ని కూడా సంప్రదించి అచ్చితమయిన పద్ధతిని కూడా తాము నిర్దేశించవచ్చునని ఆయన సూచించారు

ఈ ప్రభుత్వం అనుసరించిన పద్ధతి రాజ్యాంగవిహితమేనని అంతకుముందు న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే సమర్థిస్తూ, ఆర్థికమంత్రి త్వరలోనే ద్రవ్య వినిమయ బిల్లును ప్రతిపాదించి, సమాహార నిధి నుంచి నిధులను తీసుకోవడానికి సభ అనుమతికోరగలరని చెప్పారు.

కాశ్మీరుపై పాక్‌కు ఎట్టి హక్కు లేదు : షేక్ అబ్దుల్లా పునరుద్ఘాటన

శ్రీనగర్, ఆగస్టు 13 : జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్‌కు ఎట్టిచట్టపరమైన, రాజ్యాంగపరమైన, నైతిక పరమైన హక్కులు లేవని షేక్‌అబ్దుల్లా నిన్న పునరుద్ఘాటించారు.

జమ్మూ లడక్ ప్రాంతాల ప్రతినిధుల సమావేశం రెండవ రోజున నిన్న జరుగుతున్నచర్చలో ఆయన జోక్యం చేసుకుని ప్రసంగిస్తూ పై ప్రకటన చేశారు.

షేక్‌అబ్దుల్లాకు, ఢిల్లీకిమధ్య జరుగుతున్న చర్చలలో ఒక ఒప్పందం కుదిరితే పాక్ ఆక్రమిత కాశ్మీరు విషయం ఎమవుతుందో ఒక ప్రతినిధి నిన్న సమావేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. దానికి షేక్‌అబ్దుల్లా సమాధానమిస్తూ పాక్‌ఆక్రమిత కాశ్మీరుపై భారత పాకిస్థాన్‌లు చర్చల ద్వారా పరిష్కారం కుదుర్చుకొన వచ్చునని, అది సాధ్యంకాకపోతే యిరుప్రాంతాల మధ్య ప్రజలరాకపోకలు, వాణిజ్యానికి వీలుకల్పించవచ్చునని పేర్కొన్నారు.

ప్రధానిపై మార్క్సిస్టు సభ్యుని ఆరోపణలు : మంత్రి గణేశ్ ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : కొందరు వ్యక్తులు, పారిశ్రామిక వేత్తల నుంచి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కొన్ని మొత్తాలు స్వీకరించారని మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ నిరేన్‌ఘోష్ చేసిన ఆరోపణను ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నిన్న గట్టిగా ఖండించారు.

ఇది చాలా దారుణమైన ఆరోపణని మంత్రిఅభివర్ణిస్తూ, తమ పార్టీ విధానాలతో ఏకీభవించక పోవచ్చునని, తమది గుత్తపెట్టుబడిదారులపార్టీ అని, భూస్వాములపార్టీ అని పేర్కొంటే పేర్కొనవచ్చునని, కాని నిరాధారంగా ప్రధానిపై ఆరోపణలుచేయడం సబబా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రత్యక్ష పన్నుల సవరణ బిల్లుపై చర్చకు మంత్రి సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

అంతకుముందు శ్రీ నిరేన్‌ఘోష్‌చర్చలో పాల్గొంటూ ప్రధానమంత్రి ఒకరి నుంచి 30 లక్ష రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. కొంతమంది కాంగ్రెసు సభ్యులు ఈ ఆరోపణలను వ్యతిరేకిస్తూ గట్టిగా కేకలు వేశారు. ప్రధాని శ్రీమతిగాంధి కార్టీమస్తాన్‌ను కలుసుకున్నారని తాను ఆరోపించినప్పుడు, ఆయన ఒక బృందంతో కలిసి వచ్చి వుండవచ్చునని వివరణ యివ్వబడిందని ఘోష్ అన్నారు.

బిల్లు నిబంధనలను గురించి మంత్రి శ్రీ గణేష్ వివరిస్తూ ప్రారంభపు పరుగుదల అలవెన్సు, వెనుకబడిన ప్రాంతాల్లో 20శాతం పెంపు 20 శాతం పన్ను మినహాయింపు ఎగుమతిమార్కెట్ల అభివృద్ధి పరిశోధన అభివృద్ధికి పన్నుల రాయితీ అవకాశాలు ఈ బిల్లుల్లో కల్పించబడినట్లు చెప్పారు.

దేశంలో ఉత్పత్తి పెంపుదలకు, విద్యావంతుల పన్నులు భారీఎత్తున ఉత్పత్తికావడానికి ఈ ప్రోత్సాహక చర్యలు అవసరమని ఆయన అన్నారు.

లోక్‌సభ ఇదివరకే ఆమోదించిన ఈ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

భారత్—పాక్ చర్చలు పై నెలలో పునః ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : భారత పాకిస్థాన్‌ల మధ్య అధికారులస్థాయిలో చర్చలు వచ్చే నెలలో తిరిగి ప్రారంభం కావాలని సూచిస్తూ పాకిస్థాన్ విదేశాంగసహాయమంత్రి శ్రీ అజీజ్ అహ్మద్ వ్రాసిన లేఖమొన్నరాత్రి యివ్వటకు చేరింది. రెండు దేశాల మధ్య అధికారుల స్థాయిలో చర్చలను జూన్ నెలలో పాకిస్థాన్ ఏకపక్షంగా నిలిపి వేసింది.

పాకిస్థాన్ చర్చలను నిలిపివేసిన దాన్నుండి తిరిగి ఉభయ దేశాలు చర్చలు ప్రారంభించాలని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఆగస్టు 2వ తేదీన వ్రాసినలేఖకు సమాధానంగా పాక్ విదేశాంగమంత్రి యీ లేఖను వ్రాశారు.

భారతదేశం అణు పరీక్ష జరిపిన తరువాత నాలుగు రోజులకు మే 22న భారతప్రధాని శ్రీమతిగాంధి స్వయంగా పాక్‌ప్రధాని భుట్టోకు ఒక లేఖవ్రాస్తూ అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకే భారత్ వినియోగించగలదని హామీ యిచ్చినప్పటికీ, రెండు దేశాలమధ్య అధికారుల స్థాయి చర్చలను పాకిస్థాన్ ఏకపక్షంగా విరమించింది. అప్పటి నుండి శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ అజీజ్‌అహ్మద్‌ల మధ్య సంప్రతింపులు సాగుతూనేవున్నాయి.

ప్రధానితో ప్రతిపక్ష నాయకుల సమావేశం రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : నేడు ప్రధాన మంత్రితో ఇక్కడ ప్రతిపక్షాల నాయకులు జరపవలసిన సమావేశం రద్దయింది. కొన్ని ప్రతిపక్షాలకు నేడు వీలుపడని కారణంగా ఈ సమావేశం రద్దయిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య చెప్పారు.

ఈ సమావేశంలో వ్యవసాయోత్పత్తి పెంపుదలకు తీసుకొనవలసిన చర్యలను గురించి, అహార పరిస్థితిని గురించి చర్చ జరగవలసి ఉన్నది.

కాకినాడ కృష్ణపట్నం రేవుల అభివృద్ధి : కేంద్ర సంఘం సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, కృష్ణపట్నం రేవులకు అభివృద్ధి చెందడానికి అవసరమైన సాంకేతికపరమైన అవకాశాలు బాగా ఉన్నాయని భారతప్రభుత్వము నియమించిన చిన్న రేవుల దర్యాప్తు సంఘం సిఫార్సు చేసింది. ఈరెండిటితోపాటు మరో 19 రేవుల పేర్లను కూడ యీ సంఘం సిఫార్సు చేసింది.

లోక్‌సభలో కేంద్ర నౌకా రవాణా మంత్రి శ్రీ త్రిపాఠీ యీ విషయాన్ని లిఖిత పూర్వంగా తెలియజేస్తూ యీ సంఘం సిఫార్సు చేసిన రేవుల విషయం ఆయా రాష్ట్రప్రభుత్వాలకుతెలియజేశామని అన్నారు

అయిదవ ప్రణాళికా కేంద్రం కొత్తగా చిన్న రేవుల అభివృద్ధికి నిధులు కేటాయించనందున చిన్న రేవుల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వాలు తమ నిధులనుండే ఖర్చుపెట్టాలని కేంద్ర మంత్రి స్పష్టంచేశారు.

మరో ప్రశ్నకు గృహ నిర్మాణ సహాయ మంత్రి శ్రీ త్రిపాఠీ మాట్లాడుతూ దేశంలో మంచినీటి సౌకర్యాలు లేని 5 లక్షల గ్రామాలలోను ఆంధ్రప్రదేశ్‌లో 2983 గ్రామాలు ఉన్నట్లు తెలిపారు

వేటపాలెము గ్రామపంచాయతి కార్యాలయము

టెండరు నోటీసు

Roc. No. 209/74A1

ప్రకాశంజిల్లా వేటపాలెం గ్రామ పంచాయతికి ఈ దిగువ కనబరచిన వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లను కార్యనిర్వహణాధికారిగారిచే గాని లేక వారిచే అనుమతి పొందినవారిచేగాని 20—8—74 తేది సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును రాబడిన సీల్డు టెండర్లు అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షములో తెరువబడును. డిపాజిట్లు చెల్లించని మరియు సకాలములో రాబడని టెండర్లు నిరాకరించబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలో వచ్చి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సప్లయి చేయవలసిన వాని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	1973—74 సం. నకు పబ్లిక్ హెల్త్ సిబ్బందికి దస్తులు సప్లయి చేయుటకు.	రు. 50
2.	1974—75 సం. నకు ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుటకు.	50
3.	1974—75వ సంవత్సరమునకు వీధి దీపములు వెలిగించుటకు అవసరమగు 40 watts స్కూటైపు బల్బులు మరియు 4' ట్యూబు లైట్లు సప్లయి చేయుటకు.	50

(సం) జి. నరసింహారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

అతను అతి పరిచితుడు! అయినా చేరదీయకండి.

శ్రీ నిరాశ రాయడు. అతడు అన్నిచోట్లా ఉంటాడు. ఇళ్ళలో కార్యాలయాల్లో, కర్మాగారాల్లో ప్రయాణంచేసేప్పుడు మీరైలు పెట్టెలో కూడా ఉంటాడు! అతడు జగమెరిగినవాడు.
దేశం ఎక్కడ తప్పుచేస్తోందో మీకు కచ్చితంగా అతడు చెప్పగలడు. అతనికి తెలుసు—ఏమీ సాధించలేదు. ఏమీ సాధించలేము. ఏమీ సాధించబోమని. అతనికి స్వాతంత్ర్యం అర్థంలేని పదం. ప్రణాళికలు బూటకం.
అయితే అతడు చెప్పలేనివి కొన్ని ఉన్నాయి తాను పనికి పాపారాయుడనీ, పన్ను ఎగవేయగలడని. ఇవి అంత గొప్పవికాదతనికి; ఇతరులు చేసేది, చెయ్యనిదీ అతనికి ముఖ్యం. దురదృష్టవశాత్తు శ్రీ నిరాశరాయుడికి ఒక జబ్బుంది—విషాదం.

అతనికి దూరంగా ఉండండి

davp 74/175

ఈమె లజ్జాళువు: ఈమెను చేరదీయండి.

ఈమె ఆశాదేవి: మీకు ఈమె కొత్తగాదు. ఈమె ముఖాముఖి కనబడదు: అయినా ఆశావాస్యమిదం సర్వం.... ఆశాదేవి మీ బలం.

ఈమె నిరాడంబరి : మిత భాషిణి : ఈ మె మౌన గంభీర స్వభావి : ఈమెది భూదేవి సహనం : ఈమె అపరాజిత. ఈమె అనాదినుంచి మానవాళికి ఆశ్రయం. ఈనాటి మన సంప్రదాయం ఈమె ప్రసన్నతే.

ఆశాదేవి ఆశించేదల్లా ఒక్కటే- విశ్వాసం—ఆత్మ విశ్వాసం. 'కష్టేఫలి' ఈమె ఆశయం. ఆశాదేవి ఎండమావి కాదు. ఈమెను ఆశ్రయించండి.

davp 74/177

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

ఉబ్బస వ్యాధి పీడితులకు గమనిక
చిత్రకూట ఆస్థ్మా మూలిక
ఆస్థమా, దగ్గు, పూపిరాడకపోవడం వంటి రోగములు 1—9—74 లేదా నిండుపౌర్ణమి నాడుపోలో మూలికను సేవిస్తే నయమగును. ఇంగ్లీషులో వ్రాయండి.
Dama Haran Ashram
P.O, Chitrakoot, U.P. 210204

ESTD:1921
P.S తారపావిన్స్
త్రాండు 100% గ్యారంటీ వాటర్‌ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు, బీకుకావలసిన సైజులలో అభించును
వెనుబోయిన సూర్యనారాయణరావు & సన్స్
ఫోన్ నెం. 135 సామర్లకోట, తూ.గో. జిల్లా.

NSC
నేషనల్ సీడ్సు కార్పొరేషన్ లి.,
(భారత ప్రభుత్వ సంస్థ)
రీజినల్ ఆఫీసు : ప్రసాదంపాడు
రామవరప్పాడు, విజయవాడ-5 (ఆం. ప్ర.)

విత్తనోత్పత్తిదారులకు
విజ్ఞప్తి

విత్తనోత్పత్తి కొరకు మూల విత్తనములు కావలసిన ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ అనుబంధ సంస్థలు ఇతర ప్రైవేట్ సంస్థలు, విత్తనములు తయారు చేసి అమ్ము రైతు సహకార సంఘములవారు, ఎవర్నైనను ఒక సంవత్సరము ముందుగా కావలసిన విత్తనము కొరకు దరఖాస్తు, జాతీయ విత్తనాల సంస్థల ఆఫీసులో నమోదు చేసికొనవలెను. సంకరజాతి విత్తనములు, వరి, గోధుమ మొదలగు ముఖ్యమయిన పైర్ల మూల విత్తనములు, తమ విత్తనోత్పత్తికి పొందగోరువారు సంవత్సరమునకు ఒక సంవత్సరము ముందుగా 10 శాతము విత్తనము, ఖరీదును, వారి దరఖాస్తులోపాటు చెల్లించవలెను.

ఆ విధముగా మూల విత్తనము కొరకు దరఖాస్తులోపాటు, 10 శాతము విత్తనము ఖరీదు చెల్లించిన ఎడం, కార్పొరేషన్‌వారు ముందుగా మూల విత్తనములు ఉత్పత్తి చేయుటకు తగిన ఏర్పాట్లు చేసి, ముందుగా దరఖాస్తులోపాటు 10 శాతము విత్తనము ఖరీదు చెల్లించిన సంస్థలకు ప్రాధాన్యమునిచ్చి, కావలసిన విత్తనములు సరఫరా చేయబడును. పది శాతము చెల్లించని, అంగీకారము సంపాదించిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

రబీ / వేసవి 1975—76 సీజనులో మూల విత్తనములు పొందగోరు విత్తనోత్పత్తిదారులు, తమ దరఖాస్తులను 31, ఆగస్టు 1974 లోపల పైన విశదీకరించబడిన చిరునామాకు పంపవలెను.

ఇతర విషయములను తెలుసుకొనగోరువారు స్వయముగాగాని, పత్రముఖముగా గాని మాలో సంప్రదించవచ్చును.

రీజినల్ మేనేజర్
జాతీయ విత్తనాల సంస్థ, విజయవాడ—5.

ఉపరాష్ట్రపతి పదవికి ముఖాముఖి పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. డి. జెట్టి, ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ హెూరాలాల్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది. 24వ తేదీన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరుగుతుంది.

ఈ పదవికి నామినేషన్లు దాఖలుచేసిన మరో ఇద్దరుగురు అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించినవారుగాని, బలపరిచినవారుగాని లేకపోవుటచే రిటర్నింగ్ అధికారి వారిదాఖలు నామినేషన్లను తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణకు నిన్నటితో తుదిరోజు.

పార్లమెంటు ఉభయ సభల సభ్యులు ఉప రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొంటున్నారు. ఉభయసభల సభ్యులసంఖ్య 761. వీరిలో 496 మంది కాంగ్రెసు సభ్యులు.

తెలుగు పైపురైటరు పేటెంటు హక్కుకేసు : సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : బక్ ప్రయివేట్ సంస్థ తాము చేసిన తెలుగు పైపురైటరు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేటెంట్స్ చట్టాన్ని ఉల్లంఘించి ప్రవర్తించింది కాబట్టి పరిస్కార్త్య తీర్పు ప్రకారం ప్రభుత్వం డబ్బు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పు అమలు కాకుండా సుప్రీంకోర్టు నిన్న స్టే మంజూరుచేసింది.

హైకోర్టు ఆదేశంపై అప్పీలు దరఖాస్తు దాఖలు చేయటానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది తనకు 23 లక్షల మేరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రయివేట్ సంస్థ పరిస్కార్త్య అధికారికి దాఖలు చేసిన దరఖాస్తులో కోరివున్నది.

మాలెంపాటి భాస్కరరావు హత్యకేసులో 12 మందికి యావజ్జీవ కారాగారశిక్ష

బందరు, ఆగస్టు 13 : 16.9.73న దిని తాలూకా నిమ్మిగడ్డలో, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకుడు మాలెంపాటి భాస్కరరావును హత్య చేశారన్న అభియోగంపై కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ హిల్లా హిఖాన్ మాలెంపాటి శివయ్యకుమారుడు వెంకటేశ్వరరావులోసహా మొత్తం 12 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నిన్న తీర్పు చెప్పారు.

ఈ కేసులో 24 మంది సాక్షులు విచారించబడ్డారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురాల లక్ష్మీపతి, ముద్దాయిల తరపున పిన్నమనేని లింగయ్యవాదరి, అడుసుమిల్లి సుబ్బారావు మాలెంపాటి ముకుందరరావు వాదించారు. (స్వ.వి.)

భోపాల్ విధాన సభముందు జనసంఘ కార్యకర్తల ప్రదర్శన

భోపాల్, ఆగస్టు 13 : రాష్ట్రంలో వ్యవసాయరంగంపై నిర్బంధకంట్రోళ్లను సడలిస్తూ నిన్న విధానసభముందు ప్రతిపక్షాలు జరిపిన వాయిదాతీర్మానంపై జనసంఘ కార్యకర్తలు ప్రదర్శనంలోకి తీసుకువచ్చిన తర్వాత నిరసిస్తూన్నారు. వారిలో ఆరుగురు పార్లమెంటు సభ్యులు, 10 మంది రాష్ట్ర సభ్యులు వున్నారు. అరెస్టయిన ఎం.పి.లు పేర్లు శ్రీయుతులు ఎస్. ఎల్. పాండె, ఏ. కె. పట్నీకర్, నరేంద్రసింగ్‌యాదవ్, హెచ్. సి. జమ్వాల్, భరత్‌సింగ్ చౌహాన్, రామచంద్రబజే.

అంతకుముందు భోపాల్‌లో జరిగినపత్యంత సెన్సేషనల్ ప్రదర్శనలలో ఒకటిగా, నీదుపేద మంది జనసంఘ్ కార్యకర్తలు, కొత్తపన్నులను ఉపసంహరించాలని, అనీతి, బ్లాక్‌మార్కెటింగ్ నిరోధించాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదాలు చేస్తూ పురప్రధాన వీధులలో పూరేగింపు జరిపారు.

ఆ తర్వాత విధాన సభ ముందు జరిగిన బహిరంగ సభలో విధాన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కైలాశ్‌జోషి సహా జనసంఘ్ నాయకులు ప్రసంగించారు.

సభానంతరం జనసంఘ్ కార్యకర్తలు జట్లువారీగా విధానసభవద్ద నిషేధాజ్ఞలు దిక్కరించి ధర్నా జరపడంతో నిర్బంధంలోకి తీసుకొనబడ్డారు.

మహారాష్ట్ర శాసన సభలు తిరిగి వాయిదా

బొంబాయి, ఆగస్టు 13 : మహారాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష సభ్యుల సంఘర్షదోరణి కారణంగా ఉభయ సభలలో నీర్వహిస్తున్న ఉద్రిక్త పరిస్థితి తొలగించడానికి చర్చలు జరుగుతూ ఉండగా, ఉభయ సభలు నిన్న తిరిగి వాయిదాపడ్డాయి.

నిన్న ఉభయ సభల సమావేశాలు ప్రారంభం కావటానికి ముందు ప్రతిపక్ష సభ్యులు తిరిగి శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ టిడ్కేతో చర్చలు జరిపారు. చర్చా సమయంలో ముఖ్యమంత్రి నాయక్ కూడా అక్కడ ఉన్నారు.

నేడు సభలు తిరిగి ప్రారంభమైనప్పుడు శాసనసభ నుండి సస్పెండ్ చేయబడిన సభ్యులు తిరిగి సభలోకి ప్రవేశించారు. అంతసమావేశపరి అధ్యాధి నాయకుడు శ్రీ పాటిల్ సభాపతికి ఒక విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రితో జరుగుతున్న చర్చలు అసంపూర్తిగా ఉన్నందున సభను తిరిగి వాయిదా వేయాలని కోరారు.

కృష్ణాజిల్లాలో ఖరీఫ్ పంటలకు అదనంగా 6 వేల టన్నుల ఎరువులు

మచిలీపట్నం, ఆగస్టు 13 : కృష్ణాజిల్లా ఎరువుల సంఘం మొన్న సాయంత్రం జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ అధ్యక్షతన సమావేశం జరిపి జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో వివిధపంటలకు 6000 టన్నుల నత్రజని ఎరువులను (30 వేల అమోనియం సల్ఫేట్ ఎరువులకు సమానం) వివిధ పంటలకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికు విడుదల చేయబడిన 2529 టన్నుల నత్రజని ఎరువులు గాక అదనంగా 6000 టన్నులను పంపిణీ చేస్తారు.

జిల్లాలో పంచదార చెరకు రైతులకు ఇప్పటికు కేటాయించిన 510 టన్నుల నత్రజని ఎరువులు గాక మరో 385 టన్నులను కూడా కేటాయించారు.

అయితే ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎరువులు 3000 టన్నుల కంటే కొంచెం తక్కువగా ఉండటం చేత కేటాయించిన ఎరువులలో సగం కోటాను వెంటనే పరి చెరకు వంటి పాలాలకు విడుదల చేస్తారు. మిగిలిన రకాల పంటలకు సెప్టెంబరులో ఎరువులను కేటాయిస్తారు.

ఈ సమావేశంలో జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పోలేశ్వరరావు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ.....శేష్‌మహాల్ (A/c)
నైజాం.....గీత (A/c)
గుంటూరు.....శ్రీవిజయలక్ష్మి
కాకినాడ.....సెలక్
భీమవరం.....శ్రీనివాస
తేనాలి.....గెయిటీ థియేటర్
రేపే విడుదల
ఉదయం ఆటతో
Tilak
36 గంటలు
అభిరుచి గల నిర్మాత
రాజ్‌తిలక్
సమర్పణ
సవన్ చక్రవర్తి
ఈస్ట్‌మన్ కలర్
పెర్ఫెక్ట్ లిట్జీ
NAVARUN

రేపటి అవధిలేని వినోదానికి శృంగార సౌధ ద్వారాలు
విజయవాడ-నవరంగ్ (ఏ.సి.) లో తెరువబడుచున్నాయి
15-8-74న 5 ఆటలు ఉ.9-30, మ.1, 3-30, సా.6-30, రా.9-30
16, 17, 18 రోజా 4 ఆటలు. ప్రతి రోజా 3 ఆటలు
TELLS ALL SHOWS ALL
PARIS I LOVE YOU
MADE IN PARISIA COLOUR
నైట్ ఫిలిమ్స్‌లో తాజాది, ఆఖరిది అయిన ఈ చిత్రం పారిస్ రాత్రుల శృంగార విలాస జీవనానికి ప్రతిబింబం.
ఇంతకుముందెన్నడూ చూపబడని దృశ్యాలు, చూసి పండిన ప్రదర్శనలు
పారిస్‌లో రాత్రి రాణులు నం. 2
(కలర్‌లో) పెద్దలకు మాత్రమే
ప్రసిద్ధిపొందిన "పారిస్ చాంప్స్" 2వభాగం పర్సియా దేశాలలో "X" సర్టిఫికెట్ పొందిన ఏకైక చిత్రం.
అద్భుతవైపు 3వ వారం హైద్రాబాదు—రామకృష్ణ 70MM (AC) లో

రేపే
ఈ బిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ.....జైహింద్ టాకీస్
విశాఖపట్నం.....లీలామహల్
విజయనగరం.వెంకటేశ్వర టాకీస్
కాకినాడ.....మినర్వా టాకీస్
రాజమండ్రి.....వెంకటనాగదేవి పిక్చర్‌ప్యాలెస్
గుంటూరు.....నాజ్ అప్సర థియేటర్
తెనాలి.....రాజ్యం పిక్చర్ ప్యాలెస్
నెల్లూరు.....శేష్‌మహల్
ఏలూరు.....వేద్‌రాజ్ టాకీస్
గుడివాడ .... నీలామహల్
మచిలీపట్నం..నవకళాథియేటర్
అనకాపల్లి.....రాజా పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం.....ఆంజనేయ థియేటర్
అమలాపురం.లీలామహల్
తణుకు.....వెంకటేశ్వర టాకీస్
తాడేపల్లిగూడెం..విజయా టాకీస్
భీమవరం.....స్వామిజీ టాకీస్
చీరాల.....నాజ్ థియేటర్
ఒంగోలు.....రామకృష్ణ డీలక్స్ థియేటర్స్
కడప.....రహత్ టాకీస్
కర్నూలు.....బాండ్ టాకీస్
అనంతపూర్.....శ్రీకంఠం టాకీస్
బళ్ళారి.....రాయల్ పిక్చర్ ప్యాలెస్
మదనపల్లి.....ఉషా టాకీస్
మహబూబ్‌నగర్ .... అశోక టాకీస్
హైదరాబాద్.....సాగర్ టాకీస్
హైదరాబాద్.....మీరా టాకీస్
హైదరాబాద్.....అప్సరా టాకీస్
సికింద్రాబాద్...అంజలీ టాకీస్
వరంగల్లు.....లక్ష్మీ టాకీస్
నిజామాబాద్...రమేష్ టాకీస్
కరీంనగర్.....భారత్ టాకీస్
రాయచూర్.....సిటీ టాకీస్
తదుపరి చిత్రం :
చిత్తూరు - ప్రమీలా మహల్ * తిరుపతి - జ్యోతి
ఎవిఎమ్ సమర్పించు
నమ్మి వచ్చినవారి
నోము
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: పట్టు
సంగీతం: సత్యం మాటలు: పిన్.ఆర్.నంది
AVM PRODUCTIONS
నిర్మాతలు:
మురుగన్, కుమరన్, శరవణన్, బాలు
విజయా రిలీజ్

ఆశ్చర్యంలేదు అతడు
ఇండూ రోల్ ఫిల్మ్
మరియు బ్రోమైడ్ పేపరు
ఉపయోగిస్తాడు.
మిట్టర్ బేడీ,
ఆర్ కృష్ణన్ గూడా అంతే.

వీరంతా బాగా పేరు ప్రసిద్ధిపొందిన ఫొటోగ్రాఫరులు. వాస్తవానికివారు అంతర్జాతీయంగా పేరుబడిన బ్రాండు దేనినైనా వాడవచ్చు. అయినా వారు వాడేది ఇండూ — ఎందుకంటే అది చాలా ఉత్తమమైనదని వారు గ్రహించారు.

మీ కెమేరా, లెన్స్, విధానము, ఏదైనేమి! ఇండూ రోల్ ఫిల్మ్ బ్రోమైడ్ పేపరు మీకు ఉండనే ఉంది.

ఎందుకంటే మంచి రోల్ ఫిల్మ్, బ్రోమైడ్ పేపరు ఇచ్చే ఫలితాలన్నీ ఇండూ ఇస్తుంది. స్వచ్ఛమైన వర్ణవైవిధ్యము, భావస్ఫుటత, అవిరళమైన విశిష్టత, కణికా సౌందర్యత, మొదలైన వాటిని కలిగిస్తుంది. అతి సులభంగా లభిస్తుంది.

ఈ వృత్తిగలవారు ఇండూనే అభిలషిస్తారు ఇదేది మీకే తెలుసుంది.

ఇండూ శ్రేణి—భారత దేశపు స్వావలంబన ఉద్యమంతో ముఖ్యపాత్రను వహిస్తూంది.

ఇండూ రోల్ ఫిల్మ్. ఇండూ ఫొటోగ్రాఫిక్ పేపర్లు. ఇండూ సీరీ పోజిటివ్. ఇండూ సీరీ-సౌండ్ నెగిటివ్. ఇండూ X-రే ఫిల్మ్. ఇండూ మీడియం కాంట్రాస్ట్ గ్రాఫిక్ ఆర్ట్స్ ఫిల్మ్. ఇండూ డయా పోజిటివ్ ఇండూ డాక్యుమెంట్ కాపీయింగ్ పేపరు.

హిందుస్తాన్ ఫొటో ఫిల్మ్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
(భారతీయ ప్రభుత్వము చేబట్టిన ఉద్యమము)
ఇండూనగర్
ఉదకమండ్ 643 005

ఇండూ విశిష్టతకు ప్రామాణ్యతనిస్తుంది. నలుపు మరియు తెలుపులో.

INDU



ధీరాజ్‌చౌడ పేరు
మీరు వినే ఉంటారు

అతడు ప్రతీది
ఉత్తమమైనదిగా
ఉండాలనే ఆశిస్తాడు

SAA/HPF/1378 TEL